# రాజధానిలో మరో వర్సిటీ

(మొదటిపేజీ తరువాయి)

కొనియాడారు. నేడు చాలా యూనివర్సిటీలు వస్తున్నాయని, ప్రైవేటు యూనివర్సిటీల్లో అమృత యూనివర్సిటీ మొదటిదని, దేశంలోనే తొమ్మిదవ స్థానంలో ఉందన్నారు. ఏసియాలోనే అమృత యూనివర్సిటీ 168వ స్థానంలో నిలవడం సంతోషించదగిన విషయమన్నారు. ఆమె స్థాపించిన విశ్వవిద్యాలయం అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అమృతా యూనివర్సిటీ ఏర్పాటుతో రాజధాని ప్రాంతానికే సరికొత్త శోభ రానుందన్నారు. రాజధానిలో అమృత యూనివర్సిటీకి 150 ఎకరాలు ఇచ్చామని, మరో 50 ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించామన్నారు. విశ్వవిద్యాలయంలో సైన్స్, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, హ్యూమనిటీస్ క్యాంపస్‌లు ఉంటాయన్నారు. ఇక విశ్వవిద్యాలయం వారు టెక్నాలజీని సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ముందుకుసాగనున్నార న్నారు. మరో ప్రక్క అమృత హెల్త్‌సిటీ క్యాంపస్‌లో 750 పడకల ఆసుపత్రి, 1500 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, డెంటల్, ఫార్మసీ, నర్సింగ్, నేచురోపతి, ఆయుర్వేద, ఇంటిగ్రేటెడ్ హెల్త్ కళాశాలతో పాటు రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో దాదాపు 45వేల నుంచి 50వేల మంది పిల్లలు చదువుకునే అవకాశం ఉందని, రానున్న విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. ఇక ఇప్పటికే రాజధానిలో ఎస్ఆర్ఎం, విట్ విశ్వవిద్యాలయాలు పనులు ప్రారంభించాయని గుర్తు చేశారు. నూతన రాజధానిలో 9 సిటీలు రానున్నాయని, అందులో నాలెడ్జ్ సిటీ, హెల్త్‌సిటీ, ఫైనాన్స్ సిటీ, టూరిజం సిటీ, ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్ సిటీ, జస్టిస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, స్పోర్ట్స్‌సిటీ, మీడియా అండ్ కల్చరల్ సిటీ ఉంటాయన్నారు. రాజధాని ప్రాంతంలో ఇంకా మంచి యూనివర్సిటీలను తీసుకువస్తున్నామన్నారు. భారతదేశంలోనే ఏ సిటీలో లేని విధంగా రాజధాని ప్రాంతంలో 14 నుంచి 15 మెడికల్ కళాశాలలు అమరావతిలో ఏర్పాటు కానున్నాయన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో రాజధాని హెల్త్ హబ్‌గా తయారుకావడంతో పాటు మెడికల్ టూరిజంగా అభివృద్ధి చెందనుందన్నారు. రాజధాని ప్రాంతంలో అయిదు నిమిషాల్లో ఆసుపత్రికి, 10 నిమిషాల్లో నడిచి కార్యాలయానికి, 15 నిమిషాల్లో పార్కుకు, సినిమా థియేటర్‌కు వెళ్లే విధంగా కృషి చేస్తున్నామన్నారు. మంగళగిరి, తెనాలి పట్టణాలను అనుసంధానం చేసి మెగాసిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు కామినేని శ్రీనివాస్, పి నారాయణ, గంటా శ్రీనివాస్, ఎంఎల్‌సీ రామకృష్ణ, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జెడ్పీ చైర్మన్ జానీమూన్, అమృత ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్‌నాయర్, స్వామి అమృతా స్వరూపానంద పురి, డాక్టర్ వెంకటరంగన్, బ్రదర్ సదాశివ చైతన్య, సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, కలెక్టర్ కోనా శశిధర్. అర్బన్ ఎస్పీ విజయారావు, డీసీసీబీ చైర్మన్ ఎం వెంకటసుబ్బయ్య, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి, జెడ్పీటీసీ ఆకుల జయసత్య తదితరులు పాల్గొన్నారు.రాజధాని ప్రాంతాన్ని బ్లూ,గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు.